VISALAANDHRA VIJAYAWADA PHONE No 376

70087

విశాలాంధ్ర

6 పేజీలు 7 నయాపైసలు రిజిష్టర్డ్ నెం. A 203

సంపుటి 11] విజయవాడ • 19 జనవరి 1962 శుక్రవారం • [సంచిక 284

అంతా నినవానటులే!
పెక్కు సెంటర్లలో దిగ్విజయంగా ప్రదర్శింపబడి ప్రజల ప్రశంసల నందుకున్న
నటరాజం
రేఖా అండ్ మురళీఆర్ట్స్ (రిజిష్టర్డ్) మద్రాసు-24
శ్రీ కాళహస్తి మహాత్మ్యం
పద్మనాభం, వల్లం నరసింహారావు, పెరుమాళ్ళు, కోళ్ళసత్యం,
ప్రేమిల, ఇందిర వగైరా వగైరా
ఫిబ్రవరి నెలలో 9 నుండి 18 వరకు ప్రదర్శనలకు మీ సెంటర్లలో త్వరపడుడు
వివరములకు స్వామి, C/o హైహిందూ ప్రెస్, విజయవాడ - 2

దక్షిణ వియత్నాంలో అమెరికా జోక్యం అత్యంత ప్రమాదకరం

మొత్తం ఆగ్నేయాసియాప్రాంత భద్రతకే ముప్పు కలగవచ్చుని రష్యా హెచ్చరిక

బ్రిటన్‌కు సోవియట్ లేఖ

మాస్కో, జనవరి 17

దక్షిణ వియత్నాంలో అమెరికా సైనిక జోక్యానికి తలపడినట్లయితే, అందువల్ల ఆగ్నేయాసియా దేశాల భద్రతకే ప్రమాదం ఏర్పడగలదని సోవియట్ యూనియన్ బ్రిటన్‌కు పంపిన ఒక లేఖలో హెచ్చరించింది

ఈ విషయాన్ని సోవియట్ అధికార వార్తాసంస్థ "టాస్" నేడు ప్రకటించింది. సోవియట్ ప్రభుత్వ లేఖను అండకొలాని సోవియట్ రాయబార కార్యాలయం జనవరి 10 న బ్రిటిష్ విదేశాంగమంత్రి లార్డ్ హోంకు అందజేసింది.

దక్షిణవియత్నాం అంతరంగిక వ్యవహారాలలో అమెరికా సైన్యాన్ని దింపి పట్టుబిగుతోందని ఆరోపించారు. బచ్చే ఏప్రిల్‌లో జెనీవాలో ప్రారంభం కానున్న 18 దేశాల నిరాయుధీకరణ సంభాషణల్లో కూడా యిదే పరిస్థితి తలెత్తగలదన్నారు.

బ్రెట్టిక్ సూర్చిమాట్లాడుతూ, పశ్చిమ బెర్లిన్‌కు స్వేచ్ఛా రాకపోకలను సోవియట్ గ్యారంటీ చేయాలని పశ్చిమ రాజ్యాలు కోరడం తన్నయని సోవియట్ ప్రభుత్వం బెర్లిన్ నగరం నిస్సైనికీకరణం చేయాలన్న ఇప్పటి వాదనను ఆయన అన్నారు. ప్రస్తుతం ఎట్టి పరిస్థితులలోనూ తూర్పు జర్మనీని చట్టబద్ధంగా గుర్తించడానికి బ్రిటన్ సిద్ధంగా లేదన్నారు.

తనిఖీకి పరిశీలకులను రానివ్వనని పట్టుబట్టడంతోనే ఆరోపించారు. బచ్చే ఏప్రిల్‌లో జెనీవాలో ప్రారంభం కానున్న 18 దేశాల నిరాయుధీకరణ సంభాషణల్లో కూడా యిదే పరిస్థితి తలెత్తగలదన్నాడు.

ఆసియాలోని బ్రిటిష్ దౌత్యాధికారుల సమావేశం

సింగపూర్, జనవరి 7

ఆసియాదేశాల వెడలొక్కింటున్న సమస్యలపై సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకొనుట, పద్ధతులను పోల్చుకొని, అభిప్రాయాలను సమన్వయ పరచుకోడానికి గాను ఆసియాలోని బ్రిటిష్ దౌత్య అధికారులు, సైనికాధికారులూ నేడు సింగపూర్‌లో సమావేశమైనారు. ఇలాంటి సమావేశం ప్రతిసంవత్సరమూ జరుగుతూవుంటుంది. ఇది సార్వత్ర సమావేశం

లావోస్, వియత్నాం, థెయిలాండ్, పశ్చిమ ఇరియన్ మున్నగు సమస్యల తీవ్రస్వభావంవల్ల ఆగ్నేయాసియాలో అశాంతి పరిస్థితులేర్పడిన దశలో యీ సమావేశం జరుగుతోంది సమావేశం ప్రశాంతిగా వుంటుంది

బర్మాలో పియోవ్

రంగూన్, జనవరి 17

సోవియట్ ద్వితీయ రోదసీయాత్రికుడు మేజర్ టిటోవ్ నేడిక్కడికి వచ్చిన సందర్భంలో అపూర్వ స్వాగతం లభించింది టిటోవ్ బర్మాలో ఇంతవరకు రంగూన్ విమానాశ్రయంలో బర్మా విద్యామంత్రి డాక్టర్ మాంగ్, ప్రభుత్వ అధికారులు, సోవియట్ అధికారులు స్వాగతం చెప్పారు మూడు జీపులో టిటోవ్ గౌరవార్థం పౌర సన్మాన మివ్వడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

వివాద సమస్యలపై ప్రాక్పశ్చిమాలమధ్య అవగాహన

బ్రిటన్ సూచన

లండన్, జనవరి 16

నేడుం వివాదస్పద సమస్యలపై, ఇంతకుముందే పశ్చిమరాజ్యాలు అనుసరిస్తున్న వైఖరినుండి పెద్దగా మారకుండానే ప్రాక్పశ్చిమ రాజ్యాలమధ్య అవగాహన ఒప్పందాలు ఏర్పడే అవకాశాలు ఏర్పడాలని బ్రిటిష్ ఆశిస్తోందని బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు ధారణ విలేకరులతో మాచ్చటిస్తూ చెప్పారు. లావోస్, అణ్వస్త్ర పరీక్షల నిషేధం, నిరాయుధీకరణ, బెర్లిన్ సమస్యలపై ఆ ప్రతినిధి, విలేకరులు మాట్లాడుకున్నారు

లావోస్ సమస్యపరిష్కారం అనేది ఇతర్ల సైన్యాన్ని ముగ్గురు లావోస్ వాయుతులపైనే ఆధారపడి వున్నదని విజ్ఞాంగ్ రాజ్ అభిప్రాయపడుతున్నదని ఆ బ్రిటిష్ ప్రతినిధి చెప్పారు

డొమినికన్ అధ్యక్షునిరాజీనామా

సాంతోడొమింగో, జనవరి 18

డొమినికన్ రిపబ్లిక్ నియంత ట్రుజిల్లో పతనానంతరం అధికారానికి వచ్చిన అధ్యక్షుడు జాక్వెన్ బాలాగర్ కూడా నిన్న రాజీనామా యివ్వడంతో రిపబ్లిక్‌లో కొత్త పౌర - సైనిక ముఠా ఒకటి అధికారంలోకి వచ్చింది.

మంగళవారం రాత్రి డొమినికన్ రిపబ్లిక్ రాజధానిలో తీవ్రమైన భూకంపాలు చెలరేగడంతో అధ్యక్షుడు బాలాగర్ రాజీనామా యిచ్చాడు. ఈ పౌర-సైనిక ముఠా పాలనకు కాలం ఎన్నికలు జరిగిన డిసెంబర్ 1, 1962 వరకు అధికారంలో వుంటుందని కొత్తగా అధికారంలోకి వచ్చిన హుబోబోర్డ్ నేడు ప్రకటించాడు.

బోర్డ్ శేమగల్ పాలెవ్ బాల్కనీ మీదినుండిప్రసంగిస్తూ ఇలా అన్నాడు: "ఈ పౌర సైనికాధికార వర్గం రిపబ్లిక్‌లో శాంతి భద్రతలను పునఃప్రతిష్ఠ పెట్టుతుంది. దేశంలో కమ్యూనిజంను నిరంకుశత్వాన్ని అరికడుతుంది. సైనికాధికార వర్గంయొక్క తుది లక్ష్యాన్ని ప్రజలంతా అలవర్చాలి.

"ఒకసారి శాంతి ఏర్పడ్డ తరువాత విచ్ఛిన్నకర చర్యలు ఆణిచిపోయిన తరువాత, రాజ్యాంగ బద్ధమైన పాలన ఏర్పడేందుకు ఎన్నికలు జరుపుతాయి. ఆతరువాత పరివర్తనదశలో అధికారాన్ని స్వీకరించేందుకు దేశం ఒక ప్రభుత్వాన్ని ఎన్నుకొంటుంది."

మొన్న మంగళవారం నాడు రాజధానిలో జరిగిన భూకంపాల్లో ఏభయివేల మంది చనిపోయారు. అనేక మంది గాయపడ్డారు పోలీసులూ కాల్పులు జరిపిన ఫలితమే ఇది. బాలాగర్ పాలన పోవాలని డిమాండ్ చేస్తున్న ప్రదర్శనలపై పోలీసులు కాల్పులు జరిపారు.

లింగాలలో కాంగ్రెసువాదుల బీభత్సకృత్యాలు

ఖమ్మంజిల్లా కమ్యూనిస్టు సమితి సభ్యుడు శ్రీ భీమయ్యతో సహా నలుగురికి గాయాలు

అడవికి వెళ్ళిన స్త్రీలను పరాభవించాలని యత్నం

ఖమ్మం, జనవరి 17

ఖమ్మంజిల్లా లింగాల నియోజకవర్గంలో జిల్లా పరిషత్ అధ్యక్షుడు నియోజకవర్గ కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం వెంగళరావు, పార్లమెంటు కాంగ్రెసు అధ్యక్షురాలు టి లక్ష్మీకాంతమ్మ, కల్లూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొదుమసింహాచలం సరసింహాచార్యులు, కల్లూరు పంచాయితీ అధ్యక్షుడు లక్కినేని రాయుయ్య తదితర కాంగ్రెస్ నాయకత్వంక్రింద దాదాపు 100 మంది కాంగ్రెస్ గుండాలను తప్పుకాసింది ఈ నెల 12 వ తేదీ రాత్రి 12 గంటలప్పుడు పూర్తిగా పోలీసు పహారాతో లింగాల హరిజన వాడ వెళ్ళి ఇండ్లమీదకు రాళ్ళు రువ్వడం, తలుపులను పగులగొట్టడం మొదలగు బీభత్స కృత్యాలు చేశారు. ఈ సందర్భంలో జిల్లా కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ ఏపూరి భీమయ్య, పార్టీ సభ్యులు మానుకొండ సీతయ్య, జేవరపల్లి సుమద్రయ్య, వీరవెల్లి వెంకటరత్నంగార్లను కూడా తీవ్రంగా గాయాలు తగిలినవి.

లింగాల గ్రామంలో కాంగ్రెసు అభిమానులు కాని, సభ్యులుకాని ఐదారు తప్ప వుండలేదు ఉన్నారు. ఐదారు చుట్టుపట్ల 5,6 గ్రామాలనుండి గుండాలను తప్పుకాసించి వెంగళరావు, లక్ష్మీకాంతమ్మలు ఊరేగింపు చేయటంతో రాత్రిపూట లింగాల గ్రామంలో కమ్యూనిస్టులను కాసాబూతులు తిట్టుతూ హరిజనవాడ వెళ్ళారు. హరిజనవాడలోవున్న వారంతా కమ్యూనిస్టు పార్టీ సభ్యులు, సానుభూతిపరులు అయినందువలన కర్రలతో, ఐడ్లపనుకొయ్యలతో విపరీతంగా కొట్టారు. ఈ సందర్భంలో వెంగళరావు, లక్ష్మీకాంతమ్మ, లక్కినేని రాయుయ్యలు అచ్చటే ఉన్నారు.

గాయపడినవారిని 18 వ తేదీన వుదయమే కల్లూరు పోలీసుస్టేషనుకు తీసుకెళ్ళి బ్లాకుమిటీ కార్యదర్శి చింతలపూడి జగ్గయ్య, బ్లాకుకమిటీ సభ్యులు త్రిరాని సీతరామయ్య, యర్రబోయినపల్లి పంచాయితీ అధ్యక్షులు శ్రీ వట్టూరి భద్రయ్య మొదలయినవారు తీసుకెళ్ళారు. 18 వ తేదీ కల్లూరు పోలీసుస్టేషన్‌లో తమ స్వంత పనిమీద వెళ్ళితే తమను పంచాయితీ అధ్యక్షులు అయిన లక్కినేని రాయుయ్య తన అనుచరులను కొంతమందిని తీసుకువచ్చి "ఈ కల్లూరులో కమ్యూనిస్టుపార్టీ ఆఫీసు లేకపోకపోతాం, ఇండ్లు వీకి వేస్తాం, ఇక్కడ పనిచేసే కమ్యూనిస్టులను విరగతన్ని పారదోలతాం" అని తన రాజ్యంచక్రవర్తిపట్టు తిట్టాడు. ఈ విషయం క్రాతపూర్వకంగా పోలీసు అధికారులకు తెలియచేసినప్పటికి యింతవరకు యే చర్యా తీసుకోలేదు.

పోలీసు స్టేషనువద్దే కాంగ్రెసు బెదిరింపులు

ఖమ్మం, జనవరి 16

ఖమ్మంజిల్లా కమ్యూనిస్టు సమితి సభ్యులకు కార్మికోద్యోగ సంఘం నాయకులు కామ్రేడ్ రాఘవులు, ఎ. వెంకటేశ్వరరావు, ఎ. వెంకటేశ్వరరావు, ఎ. వెంకటేశ్వరరావ

ప్లవనామ సంవత్సర
పుష్య శుద్ధ చతుర్దశి రాత్రి 10-7
ఆరుద్ర పగలు 2-48

విశాలాంధ్ర

శుక్రవారం 19-1-1962

సామ్రాజ్యవాదుల పాచికలు

ప్రతి స్థానిక సమస్య ఒక అంతర్జాతీయ సమస్య కావటం నేటి ప్రపంచ పరిస్థితుల ప్రత్యేకత. సామ్రాజ్యవాదులు తమ ప్రపంచ వ్యూహంలో ఒక్కొక్క పాచికనే అవసరమనుకున్నప్పుడల్లా రంగంపైకెక్కించి ప్రపంచం నలుమూలలా ఉద్రిక్తత కొనసాగే ఎత్తుగడలను అవలంబిస్తున్నారు. వైవిధ్యంలో ఏకత్వంగా ఉన్నా ఈ సామ్రాజ్యవాదుల ఫైతనం అంతమైతేగాని ఏ ఒక్క స్థానిక సమస్యపరిష్కారం కాని స్థితి ఏర్పడుతున్నది.

కాశ్మీర్ సమస్యను భద్రతా సమితి వెన్వెంటనే చర్చించాలని పాకిస్తాన్ కోరటం,జనరల్ ఎన్నికలలో నిమగ్నమైవున్న భారత దేశాన్ని యిరుకున పెట్టటానికేనన్నే విషయంలో పందేహంలేదు. ఆ కోర్కెకు బ్రిటన్ పత్తాసుయిచ్చి ఈనెల 22 న చర్చకు కాలం కేటాయించాలని కోరటమే ఆశ్చర్యకరం

కాశ్మీర్‌లో దురాక్రమణ చేసింది పాకిస్తాన్ ఈ సమస్య శాంతియుతంగాపరిష్కారమౌతుందనే ఆశతో భద్రతా సమితికి భారతదేశమే ఈ సమస్యను నివేదించింది. పదినెంపత్సరాలు పైన గడచినా ఈ సమస్య పరిష్కారం కాలేదు పైగా నేరస్తురాలైన పాకిస్తాన్ ఆరోపణలు చేసేపక్షంగాను, భారతదేశం వాటికి సమాధానం చెప్పుకోపలసినదేశంగాను ప్రస్తుతం తయారైంది. భద్రతాసమితిలో సామ్రాజ్యవాదులు ఈ వ్యవహారంలో యింతకాలం అవలంబిస్తూ వచ్చిన కుటిలనీతే యిందుకు కారణం

భారతదేశంలో జనరల్ ఎన్నికలయ్యేంతవరకు ఈ చర్చను వాయిదావేయాలన్ని భారతప్రతినిధి రూ వెలిబుచ్చిన కోర్కె ఎంతో సమంజసమైంది ఈ కోర్కెను సైతం నిరాకరించి వెంటనే చర్చ అవసరమని బ్రిటన్ పట్టుబడుతున్నది. గోవా విషయంలో తమ 'సలహా'ను భారతదేశం వినలేదని బ్రిటిష్ సామ్రాజ్యవాదుల 'ఉక్రోషం' ఎంతగా ఉందో దీనిని బట్టి తెలుస్తున్నది

సామ్రాజ్యవాదుల 'సాయం'తో కాశ్మీర్ సమస్యపరిష్కారమౌతుందని భ్రమలు పడుతున్న ప్రభుత్వ వర్గాలకిది కనువిప్పు కలిగిస్తుందా?

లావోస్ చర్చలు, బౌనోం మొండివైఖరి ఫలితంగా విఫలమైనాయి జెనీవాసభ సహధ్యక్షుల సూచనపై ముగ్గురు రాకుమారులు జెనీవాచెరుతున్నారు కాని,మీగతా అడ్డు ప్రతినిధులతోను సాధికారికంగా చర్చలు జరపటానికి బౌనోం నిరాకరిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి

ఆంగ్లో - అమెరికన్ సామ్రాజ్యవాదులకు బౌనోంపాచికగా వ్యవహరిస్తున్నాడు తప్ప మరొకటికాదు అమెరికా సైనిక, ఆర్థిక సహాయం లేకపోతే అసలు ఈ విద్రోహికి లావోస్‌లో కాలే నిలవదు అలాంటి వ్యక్తి తాని చట్టబద్ధమైన పరిపాలకుడెనట్లు, సౌవన్నాఫౌమా, సాఫానోవాంగ్‌లకు ఎట్టి ప్రతిపత్తి లేనట్లు ప్రవర్తించటం కంటె ఆశ్చర్యం మరొకటిలేదు

బౌనోం వైఖరి, ఆంగ్లో అమెరికన్ వర్గాలకు సైతం ఇష్టంకానట్లు, చర్చల్లో పాల్గొనవలసిందిగా వారు, బౌనోంకు సలహా ఇస్తున్నట్లు తెలుస్తున్నది

తాము సామరస్యమార్గాన్ని సూచిస్తున్నా బౌనోం వినటంలే దన్నట్లు ఆంగ్లో అమెరికన్ సామ్రాజ్యవాదులు ప్రకటించటం ఒక కపటనాటకంలో అంతర్భాగం మాత్రమే తన యజమానుల మాటను కాదని నిలవగలసత్తా ఈ లావో బౌమ్మ బౌనోంకు ఎలా వస్తుంది! రాజీ సంభాషణలలో కొన్ని అదనపుసౌకర్యాలను పొందటానికై, ఆటు బౌనోం, యిటు ఆంగ్లో - అమెరికన్ సామ్రాజ్యవాదులు కలిసి- ఈ ఎత్తుగడలను అవలంబిస్తున్నారని ఎంచవలసి వస్తుంది

దక్షిణ వియత్నాంలో అమెరికన్ల జోక్యం మరింత బాహాటంగా సాగుతున్నది అమెరికా సైనికసహాయం ధారావాహికగా కీలుబొమ్మ ధిన్ దియంకు అందుతూనే ఉన్నది ఈ జోక్యం ఇలా కొనసాగితేమొత్తం ఆగ్నేయాసియా అంతటా యుద్ధ ప్రమాదం ఏర్పడగలదని సోవియట్ ప్రభుత్వం హెచ్చరించింది కూడా

కాండోసియా - హాలెండుల మధ్య ఏకణంలోనైనా ఘర్షణలు ప్రారంభమయ్యే సూచనలున్న ఈనాడు, వియత్నాం, లావోస్‌ల లోనూ, కాశ్మీర్ సమస్యపైనా - ఆంగ్లో - అమెరికన్ సామ్రాజ్యవాదులు ప్రదర్శిస్తున్న మొత్తం ఆగ్నేయాసియా అంతటా చిచ్చు రగల్చడానికే తోడ్పడుతుంది

ఆంగ్లో-అమెరికన్ల ప్రోత్సాహంతో, కాంగోలోని ఐరాస సేనలు, ఆదౌలా ప్రభుత్వం, గిజెంగాపై దాడిచేసి అయనను నిర్బంధించి ఉపప్రధాని పదవినుండి తొలగించాయి లుముంబా, హమర్‌షెల్డ్‌ల హత్యలకు కారకుడైన షోంబేపై చర్యలు జరపటానికి నెలలతరబడి తటపటాయించి, మధ్యలోనే ఆగిపోయిన, ఐరాస సేనలు, కాంగో కేంద్ర ప్రభుత్వమూ, గిజెంగాపై యింత త్వరలోనే దాడిచేయడంలోనే, వారి దురుద్దేశం బోధపడుతున్నది

కాంగోను కేంద్రీకృతరాజ్యంగా కాక, ఫెడరల్ ప్రభుత్వంగా రూపొందించి, తమ ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకోవటానికి ఆంగ్లో-అమెరికన్ సామ్రాజ్యవాదులు ఎత్తుగడ వేసినట్లుకూడా ఇటీవలనే వెల్లడైంది ఈ పథకంలో భాగంగానే గిజెంగా నిర్బంధం జరిగిందని స్పష్టం

ప్రపంచవ్యాపితమైన సామ్రాజ్యవాదుల ఈ దుష్టపథకాలను ఎప్పటికప్పుడు గుర్తించుకోవటం అవసరం స్వాతంత్ర్యకాముక ఆఫ్రో ఆసియన్ ప్రజలు, ప్రభుత్వాలూ ఏకమై సోపలిస్టురాజ్యాల అండదండలతో నమైక్య కృషి సాగించినప్పుడే నేటి ప్రపంచంలోని విజిక్ష్మి సమస్యలనీ పరిష్కారం కాగలదనే సత్యాన్ని ఈ ఘటనలు రుజువుచేస్తున్నాయి

పాత్రికేయులకు 12 వేజ్ బోర్డు

భారత పాత్రికేయుల సమాఖ్య తీర్మానం

మైసూరు, జనవరి 17

పాత్రికేయులకు రెండవ వేజ్ బోర్డును నియమించాలని డిమాండు చేస్తూ భారత పాత్రికేయుల సమాఖ్య కార్యవర్గం తీర్మానించింది

ఈ కార్యవర్గం ఇక్కడ జనవరి 14-16 తేదీలలో సమావేశమై అలాటి నియోగం చట్టం ప్రకారంకూడా అవసరమని ప్రభుత్వ దృష్టికి తెచ్చింది

ఫిబ్రవరి 10 వ తారీఖును 'పత్రికా వేజ్ బోర్డు దినం'గా జరుపుని రాష్ట్ర శాఖలను కోరింది ఈ సమస్యపై ప్రభుత్వంపై వత్తిడి తేవడానికి ప్రజాభిప్రాయాన్ని సేకరించాలని కోరింది

ఇంతేకాకుండా తీర్మానంలో ఢిల్లీ, పంజాబు ప్రాంతాలలో ఇంగ్లీషు దినపత్రికల ధరలు తగ్గించడానికి అవసరమైన పోటీ జరుగుతున్నదనీ, ఇందుకు కారణం ధర - వేజీ షెడ్యూలులను సుప్రీంకోర్టు రద్దుచేయడమేనని తెలిపి, ఇలా ధరలు తగ్గించటంద్వారా వినియోగదారులను పరిరక్షించడంద్వారా తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

మూడవ తీర్మానంలో ఇండియన్ న్యూస్ ఏజన్సీని పునరుద్ధరించి వేసినందున అందులో పనిచేసే పాత్రికేయులకు చాలాసమ్మంజాటిల్లినదని తెలిపి, వారికి పునరావాసం కల్పించడంలో సంబంధిత ప్రభుత్వం కంటనే చర్యలు తీసుకోవాలని కోరారు అసలు యీ న్యూస్ సర్వీసును కర్ణకఠోరాలను పూర్తిగా తిరిగి ప్రవేశపెట్టడంద్వారా దానికి అనుమతి యివ్వడం ప్రభుత్వానికి తప్పుకాదని అభిప్రాయపడ్డారు.

పాత్రికేయుల సమస్యలపై భారత ప్రభుత్వంచేసిన చట్టాలన్నిటినీ జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రానికి వర్తింపజేయాలని ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని, కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

బడ్జెట్ వార్షికసమావేశాలను రెండు భాగాలుగా జరపాలని నిర్ణయించారు మొదటి సభ్యులు ఫిబ్రవరి 15 వ తేదీనుండి 28 వ తేదీవరకు, రెండవ భాగం మార్చి 19 వ తేదీనుండి ఏప్రిల్ 6 వ తేదీవరకు సమావేశమవుతారు.

న్యూస్ ప్రింట్ కంట్రోల్ ఆర్డర్

భారతప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 17

దేశంలో న్యూస్ ప్రింట్ కాగితాన్ని సంపాదించడం, ఆమ్మడం, వినియోగించడం మున్నగు పనులను క్రమబద్ధీకరించడంకోసం భారతప్రభుత్వం నేడు న్యూస్‌ప్రింట్ కంట్రోల్ ఉత్తర్వును జారీచేసింది

ఈ ఉత్తర్వు వెంటనే అమలులోకి వస్తుంది

దినపత్రికల అవ్యాపారం పెరిగిన కారణంగా తగిన పొచ్చు న్యూస్‌ప్రింట్ కాగితం అవసరం అవుతుందనే దీనిని తెచ్చినట్లు ఆమోదించడం 1962 ఏప్రిల్ నుండి సాధ్యం కాదనీ, ఇందుకు వినియోగ ద్రవ్యం కొరత కారణమనీ ప్రభుత్వం తెలిపింది

అయితే గతిపేలకుపైగా అమ్ముడుపోయే వార్తా పత్రికల విషయంలో 1961 (క్యాలెండరు) సంవత్సరంలో కర్టైఫే చేసిన సగటు అమ్మకం మీద అదనంగా పదిశాతం వేసుకునేందుకు అంగీకరిస్తాము. అలాగే పదిపేలకు తక్కువైన అమ్మకం కల పత్రికల విషయంలో గరిష్ట ప్రమాణంగా 25 శాతం పెంచుకునేందుకు అనుమతిస్తాము.

సాధారణ ఎన్నికల కాలంలో కాశ్మీరులోకాక మిగిలిన అమ్మకం విషయంలో 1961 డిసెంబరు-1962 ఫిబ్రవరి కాలానికి కాశ్మీరులో ప్రాంతిపదిక మీద కర్టైఫే ఆధ్యర్థిస్తాము.

విశాఖ నౌకాశ్రయంలో మరి నాల్గు బెర్తులు

విశాఖపట్నం, జనవరి 17

విశాఖపట్నం ఓడరేవులో అదనంగా నాలుగు బెర్తులకు, లైటరేజి పథకానికి కేంద్ర రవాణాశాఖ మంత్రి డా॥ పి సుబ్బారాయుడు నేడు ప్రారంభోత్సవం జరిపారు

ఓడరేవులో ఇనుప ఖనిజాన్ని త్వర్వి, విదేశాలకు పంపడానికి ఉపయోగపడే పథకం ఒక భాగం; మైలాటరేజి పథకం ఒక భాగం; మైలాటరేజి పథకం ఇనుపరాయి ఎగుమతి చేసేందుకు వుద్దేశించబడ్డాయి. ఈ పథకం నిర్వహణకు రు 3 కోట్ల 15 లక్షల 14 వేలు ఖర్చవుతుంది

ఇద్దరు భారత పైలట్లు మృతి

న్యూఢిల్లీ, జనవరి 17

రిపబ్లిక్ దినోత్సవంలో ప్రదర్శనలిచ్చే సందర్భంగా ఇక్కడ పాలం విమానాశ్రయం వద్ద రిహార్సల్‌లో పాల్గొంటున్న రెండు విమానాలు ఢీకొన్నందున గ్రూప్ కెప్టెన్ ఫెజడ్ ఎ.హెచ్, స్క్వేడ్రన్ లెఫ్టినెంట్ వి కె సింగ్ అనే ఇద్దరు పైలట్లు మరణించారు

ఈ విమాన ప్రమాదం విమానాశ్రయం మీదనే జరిగింది, ఒక అడుగైలు దూరంలో రెండు విమానాలూ కూలి పోయాయి.

వలపరై కాఫీతోటుల కార్మికుల సమ్మె

కోయంబత్తూరు, జనవరి 17

ఇక్కడకు 65 మైళ్ళదూరాన వలపరై కాఫీతోటులలో పనిచేసే 900 మంది కార్మికులు నిన్నటి నుండి సమ్మెచేయ సారంభించారు తోటల కార్మికుల కిచ్చిన్నట్లుగానే తమకు కూడా బోనస్ యివ్వాలని వీరు డిమాండ్ చేస్తున్నారు

ప్రస్తుతం తోటల కార్మికులకు వారి పాలుపరి ఆదాయంలో 11 శాతం బోనస్‌గా ఇస్తూంటే కాఫీ తోటుల కార్మికులకు బోనస్ ఇవ్వడం మాత్రమే ఇస్తున్నారు వీరుకూడా సమ్మె సాగింది

శ్రీ పి. సి. జోషి కార్యక్రమ మార్పు

విజయవాడ, జనవరి 18

కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ పి సి జోషి కార్యక్రమం ఇది వరలో ప్రకటించినట్లుగాక-

గుంటూరులో 20 వ తేదీన

[గాంధీపార్కులో]

విజయవాడలో 21 వ తేదీన

బహిరంగ సభలు.

అజయ్ మృతికి బెల్గాంలో సంతాపసభ

బెల్గాం, జనవరి 17

భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయ కుమార్ ఘోష్ మరణించినందుకు సంతాపం తెలియజేస్తూ నిన్న యిక్కడ ఆఫిలపక్షాల బహిరంగసభ జరిగింది

'గిజెంగాపట్లు చట్టు బద్ధంగా మెలగండి'

కాంగో ప్రధాని అదౌలాకు ఐరాస కార్యదర్శి యూథాంట్ విజ్ఞప్తి

ఐరాస, జనవరి 18

ఇటీవల కాంగో కేంద్ర ప్రభుత్వ ఉపప్రధాని పదవినుండి తొలగించబడ్డ గిజెంగాపట్ల కేంద్రప్రభుత్వం కాంగో చట్టానికి అనుగుణంగానే వ్యవహరిస్తుందని, గిజెంగా హక్కులు పరిపూర్ణంగా గౌరవింపబడగలవని తాము విశ్వసిస్తున్నామని ఐరాస కార్యదర్శి యూథాంట్ కాంగో ప్రధాన మంత్రి అదౌలాకు ఒక లేఖ వ్రాశారు. ఈ లేఖ గతరాత్రి ఇక్కడ విడుదలైంది

యూథాంట్ అదౌలాకు ఈ లేఖ వ్రాయడానికి ముందు, గిజెంగా యూథాంట్‌కు ఒక లేఖ వ్రాశారు అందులో గిజెంగా యిలా తెలియజేశారు.

"ఇటీవల లియోపాల్డ్‌విల్లీలో జరిగిన కాంగో ప్రతినిధులసభ (పార్లమెంటు) నన్ను అధికారిస్థాయిలో ఒకతీర్మానాన్ని ఆమోదించింది వాస్తవానికి కాంగో పార్లమెంటు జాతైక్యానికి తీర్మానాన్ని తీసుకోవలసింది. కాని తెలివిగల పన్నాగంతో ఉద్దేశింపబడ్డదిన్నా నేను స్టాన్లీవిల్లీని విడిచి పెడితే నన్ను పైకుచేయడానికి వీలుగా ఈపన్నాగడ ఉద్దేశింపబడ్డది"

తన భద్రతకు యూథాంట్ బాధ్యత వహించవలసిందిగా గిజెంగా ఆ లేఖలో కోరారట.

గిజెంగా లేఖ అందిన తరువాతనే యూథాంట్ పైవిధంగా అదౌలాకు విజ్ఞప్తి చేస్తూ ఒక లేఖ వ్రాశారు

ఐరాసలో అంగోలా సమస్యపై చర్చ

ఐరాస, జనవరి 17

ఆఫ్రికా జాతీయవాదులు గత మార్చినుండి సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న అంగోలా కోలంలోని కల్లోల పరిస్థితిపై గురించి ఐరాస సర్వసభ్య సమావేశం నేడు ఇక్కడ చర్చించింది.

104 దేశాలకు ప్రాతినిధ్యంవహించే ఈ సమావేశంలో 81 దేశాల ప్రతినిధులు కలిసి అంగోలాకు వెంటనే స్వాతంత్ర్యం ఇవ్వాలని కోరుతూ, పొర్చుగీసు అత్యాచారాలను ఖండిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదింపజేస్తున్నారు

ఈ తీర్మానాన్ని అంతిమంగా పరిశీలించడానికి ఆఫ్రికాకు చెందిన కొలాల ప్రతినిధుల సమావేశం కానున్నారు

ఇది సోమవారం జరుగు పోతుందు, బెల్జియాలం కలిసిపోవ్చుగల్‌కు వ్యతిరేకంగా భద్రతాసంఘం ఆంక్షలు విధించాలని తీర్మానాన్ని ప్రతిపాదించాయి తీనికి అవసరమైన్యోగ్యతలు రెండు వంతుల మెజారిటీ ధోరణిలో పరిశీలనలు జరుగుతున్నాయి.

రోడీషియా సరిహద్దు మీదుగా కాటంగాకు కిరాయి వ్యక్తులు

లండన్, జనవరి 17

రోడీషియా సరిహద్దు మీదుగా కాటంగాలోకి ప్రవేశించే యూరోపియన్ కిరాయి వ్యక్తుల రాకను అరికట్టులో పెల్జియంకు బ్రిటన్ రోడీషియా, న్యాసాలాండ్ ఫెడరేషన్ ప్రభుత్వాలు ముఖ్యమైన చర్యలు తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు బ్రిటిష్ వర్గాలు నేడిక్కడ తెలియజేశాయి

అయితే, పదకొండుయూరోపియన్ దేశాలకు చెందిన పౌరులను ఉత్తర రోడీషియా మీదుగా పోతుండా అడ్డుకోవడం ఫెడరేషన్ అధికారులకు అసాధ్యమైన పని అవుతుందని రోడీషియా ప్రభుత్వవర్గాలవారు వాదించుతున్నారు.

కాంగోలో సామ్రాజ్యవాద కూహకాలు

బెల్గ్రేడ్, జనవరి 18

కాంగోలో సామ్రాజ్యవాద కూహకాలు పాపతుతున్నాయని నిన్న తూర్పు జర్మనీ ప్రభుత్వం విదానిక నిరసన తెలిపింది. మాజీ ఉపప్రధాని గిజెంగా జీవితానికి ప్రమాదం పొంచివుంటే పనులు జరుగుతున్నాయని తెలిపింది.

ఈ నిరసనను తూర్పు జర్మనీ విదేశాంగ మంత్రి డా॥ లోథర్ బోల్జ్ ఒక తంతిద్వారా ఐరాస కార్యదర్శి యూథాంట్‌కు తెలియ పరచారు తూర్పు, పశ్చిమ జర్మనీలు రెండూ ఐరాసలో సభ్యదేశాలు కావు.

కాంగ్లో హత్యలపైన ఐరాస విచారణ

లియోపాల్డ్‌విల్లీ, జనవరి 17

ఉత్తర కాటంగాలోని కాంగ్లోవద్ద హత్యగావింపబడ్డారని చెప్పబడ్డ 13 మంది రోమన్ కాథలిక్ మతాధికారుల విషయమై విచారణ జరపడంలో ఐరాస అధికారులు తీవ్ర చిక్కుల్లో పడినట్లు తెలుస్తున్నది.

ఉగాదిరోజు కాంగ్లోవద్ద 13 మంది మతాధికారులను కాంగో సైనికులు, యువకులూ చంపారని, వీరిలో ఆరుగురు విదేశీయులని ఒకయువ మతాధికారి చెప్పారు గత నవంబరు మాసంలో కివూ రాష్ట్రంలోని కిదూవద్ద పదిమందివుంది ఇటలీ పైలట్లను చంపిన సైనికులే యీ హత్యలు కూడా కొయ్యలని ఇక్కడ పరిశీలకులంటున్నారు.

లుండులాకు ఆదేశం

లియోపాల్డ్‌విల్లీ, జనవరి 17

ఈ నెల ఒకటవ తేదీన ఉత్తర కాటంగా కాష్ట్రంలోని కాంగ్లో మిషనరీలను 20 మందిని హత్య గావించడం పై విచారణ జరపటలసింది గా కాంగో కేంద్ర ప్రభుత్వం జనరల్ బండులాను ఆదేశించినని వోడిక్కడ ప్రకటింపబడింది.

లండులా ప్రస్తుతం స్టాన్లీవిల్లీలోనే వున్నాడు ఇక్కడ ఈ కూడా కేంద్ర ప్రభుత్వం తరపున, గిజెంగాకు వ్యతిరేకంగా ఓరియంటేల్, కివూ రాష్ట్రాల సేనలకు నాయకత్వం వహిస్తున్నాడు.

కాంగ్లో హత్యలకు బాధ్యులని భావించబడే గిజెంగా సైనికులకు, ఆ సంకట విధేయులుగా వుంటున్నవారిని గుర్తుపట్టేందుకై ఉత్తర కాటంగాపై కొత్తి తిరగలనిందిగా తన అధీనంలో వున్న విమానాలకు ఐరాస ఆదేశ మిచ్చినట్లు రూఢిగా తెలుస్తోంది.

ఆబ్బర్డ్‌విల్లీలో పైలీలుగావున్న 110 మంది కాటంగా సైనికులను ఐరాస అధికారులు నేడు విడుదలచేశారు వారు త్వరలోనే ఎలిజబెత్‌విల్లీకి రానున్నారు.

బార్ కౌన్సిల్ పరీక్షా ఫలితాలు

హైద్రాబాద్, జనవరి 18

1961 నవంబరులో జరిగిన ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బార్ కౌన్సిల్ పరీక్షల్లో ఈ దిగువన సంఖ్యల గల అభ్యర్థులు కృతార్థులైనారు.

రెండు భాగాలు

2 3 6 8 నుండి 12 15 16 17 20 21 23 నుండి 26 28 29 31 35 నుండి 42 45 నుండి 48 52 55 నుండి 58 62 65 67 69 నుండి 73 76 77 78 80 81 84 85 86 88 90 94 96 98 101 108 నుండి 107 109 నుండి 112 114 1 8 122 124 126 128 129 130 132 133 134 138 నుండి 142 145 146 147 149 నుండి 153 155 నుండి 157 161 162 165 166 167 169 171 172 174 176 నుండి 181 183 నుండి 187 189 నుండి 191 195 197 198 200 నుండి 202 205 207 నుండి 209 212 నుండి 216 218 219 221 నుండి 225 227 నుండి 233 234 236 నుండి 239 241 243 245 246 248 నుండి 252 254 నుండి 261 268 నుండి 265 271 274 275 277 నుండి 280 282 నుండి 290 294 నుండి 312 314 315 319 322 324 326 నుండి 328 330 నుండి 338 340 343 345 350 356 359 360 366 368 370 371 374 నుండి 380 396 398 నుండి 399.

1 వ భాగం-సివిల్

5 7 18 22 30 32 34 43 44 49 50 54 61 64 66 68 74 79 82 83 87 89 91 నుండి 93 95 97 108 115 119 నుండి 121 123 127 181 185 187 175 193 196 208 211 217 226 240 267 270 278 291 293 313 316 320 325 329 341 355 357 358 365 382 384 397 400

2 వ భాగం - క్రిమినల్

27 33 51 63 75 99 117 144 148 160 164 255 266 313 321 346 343 352 364 372 385 నుండి 395

ప్రథమంలోగా ఉత్తీర్ణులైన 289 నంబరు అభ్యర్థి శ్రీ వి సూర్యారావు రాణారావుగారు, శ్రీమతి మరియమ్మ పరీక్షలో ద్వితీయస్థానం లభించింది

1325 శాసనసభా స్థానాలకు జనసంఘ్ పోటీ

న్యూఢిల్లీ, జనవరి 17

పబ్బే ఎన్నికల్లో 210 పార్లమెంటు స్థానాలకు, 1325 శాసనసభా స్థానాలకు జరిగే మొత్తంమీద భారతీయ జనసంఘ్ పోటీచేయుతున్నది

లోక్‌సభలో ప్రస్తుతం జనసంఘ సభ్యులు 7 మంది, వివిధ రాష్ట్రాల శాసనసభల్లోని 56 మంది సభ్యులు మొత్తం రాబోవుఎన్నికల్లో అత్యధిక సంఖ్యలో పోటీచేస్తున్నారు వారిలో జనసంఘ్ అధ్యక్షులు శ్రీ ఏ. రామారావు, కార్యనిర్వాహక శ్రీయుతులు ఏ బి. వాజ్‌పాయి, బలరాజ్ మధోక్, జగన్నాథరావు జోషీలున్నారు

శ్రీ వాజ్‌పాయి లక్నో, బల్‌రాంపూర్ లోక్‌సభ స్థానాలనుండి పోటీ చేస్తున్నారు

ఇటీవలే కాంగ్రెసు నుండి వెళ్ళిపోయిన చార్టర్డు రఘువీర జనసంఘ్ టిక్కెట్టుపైన బెనారస్‌నగర లోక్‌సభ స్థానం నుండి పోటీ చేస్తున్నారు.

జనసంఘ్ అభ్యర్థులు స్థానాల్లోనూ త్తర ప్రదేశ్ నుండి పోటీ చేస్తున్నది ఆ రాష్ట్రంలో 75 లోక్‌సభ స్థానాల్లోనూ, 430 శాసనసభ స్థానాలలోనూ జనసంఘ్ పోటీ చేస్తున్నది.

బిహార్‌లో జనసంఘ్ అసలు పోటీ చేయడలుచుకోలేదు

ఆంధ్రప్రదేశ్‌లో 10 లోక్‌సభ స్థానాలకు, 90 శాసనసభ స్థానాలకు పోటీచేస్తున్నది

మహారాష్ట్రలో నామినేషన్లు

బొంబాయి, జనవరి 17

మహారాష్ట్రలోని 44 లోక్‌సభ స్థానాలకు, 264 శాసనసభా స్థానాలకు నామినేషన్లు దాఖలుచేయడం ముగ్గురంగా సాగుతున్నట్లు వార్తలు వచ్చాయి ఇప్పటివరకూ ఎంతమంది దాఖలుచేసింది తెలియలేదు.

జనవరి 20 ఆఖరు తేదీ

బొంబాయిలోని నాలుగు లోక్‌సభ స్థానాల్లో రెండింటికి ఇంతవరకు ఎవ్వరూ నామినేషన్లు దాఖలు చేయలేదు

బొంబాయికి పక్కనే ఉన్న థానే లోకసభ నియోజకవర్గానికి ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్. బి వార్టక్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు

ఉత్తరప్రదేశ్‌లో నామినేషన్లు

లక్నో, జనవరి 17

ఉత్తరప్రదేశ్‌లోని మొత్తం 86 లోక్‌సభ స్థానాలకు 80 కి పైగానూ, 430 శాసనసభ స్థానాలకు 500 నామినేషన్లు ఇప్పటివరకూ వేయబడ్డాయి నామినేషన్లు దాఖలు చేయడానికి జనవరి 20 ఆఖరు తేదీ

ఉత్తరప్రదేశ్ శాసనసభకు ఉత్తర ప్రదేశ్ నుండి పోటీ చేస్తున్నది ఆ రాష్ట్రంలో 75 లోక్‌సభ స్థానాల్లోనూ, 430 శాసనసభ స్థానాల్లోనూ జనసంఘ్ పోటీ చేస్తున్నది.

ఉత్తరప్రదేశ్ శాసనసభకు స్వతంత్రపార్టీ నామినేషన్లు దాఖలుచేశారు శ్రీ యస్. డి పాలీవాల్ ఫిరోజాబాద్ లోక్‌సభ స్థానానికి తన నామినేషన్ పత్రం దాఖలు చేశారు.

కేంద్ర ఉపమంత్రి శ్రీ హుసేన్‌భాయ్ మీరట్ నియోజకవర్గంలో పోటీ చేయడానికి నామినేషన్ దాఖలుచేశారు.

అలహాబాద్ లోక్‌సభ స్థానంలో కేంద్ర హోం మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రికి వ్యతిరేకంగా జనసంఘ్ టిక్కెట్టుపైన శ్రీ రామగోపాల్ సహ్ నామినేషన్ దాఖలు చేశారు.

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంపూర్ణానంద శాసనసభకు పోటీ చేస్తున్నారు.

ఉత్తరప్రదేశ్ శాసనసభ నియోజకవర్గానికి కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ యస్. కుంభారయ్య నామినేషన్ వేశాడు. మధురై జిల్లాలోని ఉత్తమపాళయం శాసనసభా స్థానానికి కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ వెంకటస్వామి గౌడర్ నామినేషన్ వేశాడు

పలని లో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ ఆర్ రామరాజ్ నామినేషన్ వేశారు.

తిరుపరంకుండ్రంలో కమ్యూనిస్టు అభ్యర్థిని శ్రీమతి కె పి జానకి నామినేషన్ దాఖలు చేశారు డిండిగల్ నుండి కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ ఎ బాలసుబ్రహ్మణ్యం నామినేషన్ దాఖలు చేశారు.

రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ పి. సుబ్రహ్మణ్యం పోలిచి లోక్‌సభ స్థానానికి నామినేషన్ వేశారు

శ్రీమతి పార్వతి కృష్ణన్

ప్రస్తుతం లోక్‌సభలో కమ్యూనిస్టు సభ్యురాలు శ్రీమతి పార్వతి కృష్ణన్ మళ్ళీ కోయంబత్తూర్ లోక్‌సభ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు అమెరికాపోటీగా కోయంబత్తూర్ లోక్‌సభ స్థానానికి తమిళ్‌నాడ్ స్వతంత్ర పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ జి కె నుండేరం, సోషలిస్టు అభ్యర్థి శ్రీ వి వి అడుదాచలం నామినేషన్ పత్రాలు దాఖలుచేశారు

కోయంబత్తూర్ మునిసిపల్ ఛైర్మన్ శ్రీ ఎం భూపతి కమ్యూనిస్టు టిక్కెట్టుపై కోయంబత్తూర్ పట్టణ నియోజకవర్గానికి నామినేషన్ దాఖలు చేశారు

ఓటర్లుగా ప్రాచ్యభాషా పట్టభద్రులు

హైద్రాబాద్, జనవరి 17

పట్టభద్రుల నియోజకవర్గంలో జరుగే ఎన్నికలకోసం భారతదేశ విశ్వవిద్యాలయాలలో ఉత్తీర్ణులయ్యే పట్టభద్రులతో సమానంగా యిటీవలకే గుర్తించిన ప్రాచ్యభాషా పట్టభద్రులకు కూడా ఓటర్లుగా నమోదుచేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గెజిట్‌లో ప్రకటించింది

ఈ చట్టాలు పొందిన వారంతా తమ పేర్లను గ్రాడ్యుయేట్లనియోజకవర్గంలో ఓటర్లుగా చేర్చమని దరఖాస్తు చేసుకోవాలి.

మద్రాసు రాష్ట్రంలో నామినేషన్లు

మద్రాసు, జనవరి 17

మద్రాసు రాష్ట్రంలోని 29 లోక్‌సభ స్థానాలకు 102 శాసనసభ స్థానాలకు నామినేషన్లు ఫిబ్రవరి 1, 1825 శాసనసభా స్థానాలకు కలిపి మొత్తంమీద భారతీయ జనసంఘ్ పోటీచేయుతున్నది

మద్రాసు నగరంలో 20 మంది అభ్యర్థులు నామినేషన్ పత్రాలను దాఖలుచేశారు

కత్తూరు నియోజకవర్గానికి ముఖ్యమంత్రి శ్రీ కె కామరాజనాడార్ తన నామినేషన్ పత్రాన్ని దాఖలు చేశారు. ఆయనకు వ్యతిరేకంగా ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ పలని స్వామి నాడార్ పోటీ చేస్తున్నారు.

రాష్ట్ర మంత్రులు శ్రీ భక్తవత్సలం, కక్కన్, వి. రామయ్యర్, శ్రీమతి సైరుక్‌లు కూడా లోక్‌సభ స్థానాలకు తమ నామినేషన్లు వేశారు

కామరాజ్ నాడార్ నియోజకవర్గానికి ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్. బి వార్టక్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు

కాశ్మీర్ సమస్యను భద్రతా సమితి వెన్వెంటనే చర్చించాలని పాకిస్తాన్ కోరటం,జనరల్ ఎన్నికలలో నిమగ్నమైవున్న భారత దేశాన్ని యిరుకున పెట్టటానికేనన్నే విషయంలో పందేహంలేదు ఆ కోర్కెకు బ్రిటన్ పత్తాసుయిచ్చి ఈనెల 22 న చర్చకు కాలం కేటాయించాలని కోరటమే ఆశ్చర్యకరం

కాశ్మీర్‌లో దురాక్రమణ చేసింది పాకిస్తాన్ ఈ సమస్య శాంతియుతంగాపరిష్కారమౌతుందనే ఆశతో భద్రతా సమితికి భారతదేశమే ఈ సమస్యను నివేదించింది. పదినెంపత్సరాలు పైన గడచినా ఈ సమస్య పరిష్కారం కాలేదు పైగా నేరస్తురాలైన పాకిస్తాన్ ఆరోపణలు చేసేపక్షంగాను, భారతదేశం వాటికి సమాధానం చెప్పుకోపలసినదేశంగాను ప్రస్తుతం తయారైంది. భద్రతాసమితిలో సామ్రాజ్యవాదులు ఈ వ్యవహారంలో యింతకాలం అవలంబిస్తూ వచ్చిన కుటిలనీతే యిందుకు కారణం

భారతదేశంలో జనరల్ ఎన్నికలయ్యేంత

ఇండోనీషియాకు ఈజిప్టు సాయం

డచ్చి యుద్ధ నౌకలను సూయజ్ కాలువ ద్వారా పోనివ్వము అని హామీ

జకార్తా, జనవరి 17

ఇండోనీషియాపై యుద్ధానికి తమ యుద్ధనౌకలను సూయజ్ కాలువ ద్వారా పంపేందుకు డచ్చి (హాలెండు) వారికి అనుమతి ఇవ్వబోము అని ఐక్య అరబ్బురిపబ్లిక్ (ప్రభుత్వం ఇండోనీషియా ప్రభుత్వానికి హామీ ఇచ్చింది. ఐక్య అరబ్బు రిపబ్లిక్ ఉపాధ్యక్షుడూ, రక్షణశాఖ మంత్రి అయిన మార్షల్ అబ్దుల్ హాకీమ్ అమర్, ఈ హామీని స్వయం గా ఇండోనీషియా ప్రభుత్వానికి అందజేశారనీ, ఇండోనీషియా మంత్రివర్గ సభ్యుడు అబ్దుల్‌గనీ నేడు తెలియజేశాడు నిన్న తాను మార్షల్ అమర్‌ను అభినందిస్తున్నప్పుడు తమ హామీని అందజేశారన్నాడు.

ఇండోనీషియాదే దురాక్రమణ అని డచ్చి అధికారి ఆరోపణ

హేగ్, జనవరి 17

ఇండోనీషియా బాహాటంగా దురాక్రమణకు పూనుకున్నదని పశ్చిమ ఇరియన్ ప్రాంతంలోని డచ్చి నౌకా దళాధిపతి రియర్ అడ్మిరల్ కీకెర్ట్ రీసర్ నేడు, పశ్చిమ ఇరియన్ ముఖ్య పట్టణం హోలాండియాలో ఒక పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ ఆరోపణచేశారు

మొన్నటి నౌకా యుద్ధంలో తమకు పట్టుబడిన ఇండోనీషియా నావికులను ప్రశ్నించి, వారినిబట్టి చూడగా ఈ విషయంనిష్టతుయించడట

"బాహాటంగా తలపెట్టిన దురాక్రమణను ఎదుర్కొనే పరిస్థితిలో ఉన్నాను"ని ఆయన అన్నారని ఇక్కడికివార్త అందింది

పూర్తిగా సాయుధమయిన సైనిక దళాలను పశ్చిమ ఇరియన్ కోస్తాకు పంపడానికి ఇండోనీషియా నౌకలు కదిలాయనీ, సైనిక దళాలను దింపేందుకు ఉపయోగించే రబ్బరు పడవలు కూడా ఆ నౌకల్లో ఉన్నాయనీ ఆయన అన్నారట

ఇక ముందు కూడా ఇటువంటి సందర్భాలలో డచ్చి ప్రభుత్వం "పూర్తిగా రక్షణ చర్యలకే" తీసుకుంటుందట.

ఢిల్లీలోని ఇండోనీషియా రాయబారి పెచ్చరిక

న్యూఢిల్లీ, జనవరి 17

పశ్చిమ ఇరియన్ విముక్తికై జరిగే పోరాటంలో ఇండోనీషియాకు వ్యతిరేకంగా హాలెండును బలపరిచేందుకు ఏ ఇతర దేశమైనా పూనుకుంటే, మరొక ప్రపంచ యుద్ధం వస్తుందని, భారత దేశంలోని ఇండోనీషియా రాయబారి మొహార్టో నోటోవిడ్డో భారతపౌరి దేయుల క్లబ్బులో ఇచ్చిన తన గౌరవార్థం జరిగిన విందులో ప్రసంగిస్తూ హెచ్చరించారు.

ఈ పోరాటంలో ఏ దేశమయినా తెలివితక్కువగా జోక్యం కలిగించుకున్నట్లయితే, ఇండోనీషియా కూడా ఇతర దేశాల సాయాన్ని పొందబలసి వస్తుందనీ, అలా అది ప్రపంచ యుద్ధానికిదారితీయగలదనీ ఆయన ఒక ప్రశ్నకు జవాబు చెబుతూ అన్నారు

పశ్చిమ ఇరియన్‌ని ఇండోనీషియా పొలతులకు అప్పగించేందుకు డచ్చివారు అంగీకరిస్తేతప్ప, వారితో సంప్రతింపుల సమస్యలేదని కూడా ఆయన అన్నారు.

"ఉభయ పక్షాలూ ముందుగా ఎటువంటి మరతులూ పెట్టకుండా సంప్రతింపులకు ఒప్పుకోవాలని విశాఖ భద్రతా సంఘం కోరినట్లయితే, ఇండోనీషియా పైఖరి ఎలా ఉంటుంది" అని ఒక విలేకరి అడిగాడు.

"భద్రతా సంఘంలో అటువంటి తీర్మానం ఏదైనా వస్తే అది పీటో అవుతుందనేదే మా అభిప్రాయం" అని మొహార్టో అన్నారు.

ఇండోనీషియా, హాలెండుదేశాల మధ్య త్వరలోనే యుద్ధం తప్పదా అని ఒక విలేకరి అడిగాడు.

"అది త్వరలోనే జరుగవున్నదని చెప్పడానికి నేను చింతిస్తున్నాను"ని, ఆయన ఉద్వేగంతో మాట్లాడుతూ జవాబు చెప్పారు.

"కొందరిని చంపబలసివస్తున్నందుకు చాల్సార సోకాల్సినూడా చాల విచారిస్తున్నాను. డచ్చివారహంభావంతనంతో ఎండుక తొలగిపోకూడదు? అది హాలెండుకుకూడా శ్రేయస్కరంకదా" అని ఆయన అన్నారు.

విశాఖ ప్రధానకార్యదర్శి తీరుమనుష్య విమానంలో ఫోక్యం కలిగించుకుంటే ఇండోనీషియా ఒప్పుకుంటుందా అని ఒక విలేకరి అడిగారు.

పశ్చిమ ఇరియన్‌ని ఇండోనీషియాకు అప్పగించేందుకు తాము సిద్ధమని డచ్చివారు ముందుగా ప్రకటిస్తే అటు ఒటితో వ్యానికి అంగీకరిస్తామనీ, మరొ

చేపలు పట్టడంపై ప్రభుత్వ ఉత్తర్వు

విజయవాడ, జనవరి 12

"ఆనకట్టలకు ఎగువను, దిగువను ఒక మైలు లోపులో చేపలు పట్టుకోకూడదని ఉన్న ప్రభుత్వ ఉత్తర్వును రద్దు చేయాలని కోరుతూ పట్టణ అగ్నికుల క్షత్రియ సంఘం వారు నిన్న ముఖ్యమంత్రి శ్రీ అల్లూరి, ఖమ్మం నందరెడ్డిగార్లకు విజ్ఞప్తి పత్రం పంపించారు

ఆ విజ్ఞప్తి పత్రంలో ఇంకా ఇలా కోర్కెలను కోరారు.

గ్రామ చెరువులలో చేపలుపట్టుకునే హక్కును మత్స్య పారిశ్రామికులకు ఇవ్వాలి.

కాల్వగట్లపై ఉన్న తాటిచెట్లను మంచి స్థితిలో ఉంచాలి.

లాభకరమైన ఒండ్రు పేరుకొని ఉన్నచోటులను పడవల ప్రయాణాలకు ఇవ్వబోవడం లేదు.

కమ్యూనిస్టుపార్టీ రాజకీయ విధానాలతో జనసంఘం విభేదించినా భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీఅజయ్‌ఘోష్ ఒక మహా నాయకుడు, శ్రేయోభిలాషి అని, తనజీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేసిన ప్రముఖ నాయకుడు" అన్నారు. శ్రీ అజయ్ మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాలు లేచి నిలబడ్డారు.

శ్రీ నరసింహారావుగారు తన ప్రసంగంలో కాంగ్రెసు, కమ్యూనిస్టులకు సిద్ధాంతాల ఆచరణలో భేదం లేదన్నారు.

అమెరికాకు బాకా

మంగళగిరి సభలో జనసంఘం అభ్యర్థి ప్రసంగం

మంగళగిరి, జనవరి 14

స్వాన్ని, సౌభాగ్యాలు కావాలంటే అమెరికా విధానం అనుసరించే జనసంఘాన్ని తమ ఎన్నికలలో బలపరచాలని గుంటూరు పార్లమెంటు జనసంఘం అభ్యర్థి శ్రీ కొల్లి బసివిరెడ్డిగారు మంగళగిరిలో జరిగిన ఎన్నికలసభలో పేర్కొన్నారు.

"నెహ్రూ ప్రభుత్వం ప్రజాహితం కానిలాంటిది నెహ్రూ భజన చేసే బాళ్ళే తన మంత్రివర్గంలో వేసుకొంటాడు" అన్నారు.

సభకు శ్రీ టి రామకృష్ణగారు అధ్యక్షత వహించారు తమ పిలిచే రాష్ట్రీ జనసంఘం కార్యవర్గసభ్యుడు శ్రీ జి వి యల్ నరసింహారావుగారు ఉపన్యసిస్తూ, భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయ్‌ఘోష్ మరణానికి సంతాపం వెల్లడించారు.

"కమ్యూనిస్టుపార్టీ రాజకీయ విధానాలతో జనసంఘం విభేదించినా భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీఅజయ్‌ఘోష్ ఒక మహానాయకుడు, శ్రేయోభిలాషి, తనజీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేసిన ప్రముఖ నాయకుడు" అన్నారు. శ్రీ అజయ్ మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాలు లేచి నిలబడ్డారు.

తెనాలి ప్రెస్ కార్మిక వివాదం

బందరు, జనవరి 10

బందరు పట్టణ ప్రెస్ వర్కర్స్ యూనియన్ సమావేశం నేడు శ్రీ ఎస్ వి. రాఘవయ్యగారి అధ్యక్షతన జరిగింది.

తెనాలిలో నేషనల్ ప్రింటింగు ప్రెస్‌లో బోనసు, ఇంక్రిమెంట్లను గురించివచ్చిన తగాయిదాలో ప్రభుత్వం కల్పించుకొని పరిష్కరించవలసినదిగా తీర్మానించారు ఈ తీర్మానం కాపీలను, మంత్రికి, లేబరు కమిషనరుకు, ఆంధ్ర ప్రెస్ ఓడీయూనియన్ అధ్యక్షులకు తంతిద్వారా పంపారు.

పత్తికొండ తాలూకాలో ఎం.టి. రాజు పర్యటన

పత్తికొండ, జనవరి 10

కర్నూలుజిల్లా పత్తికొండ తాలూకాలో కరువు పరిస్థితులను పరిశీలించుటకై రెవెన్యూబోర్డు సభ్యుడు ఎం. టి రాజుగారు తాలూకాలోని వేదకొండ, పత్తికొండ, బురుజుల, హాలహర్వి, మద్దికెర గ్రామాలలో పర్యటించారు. నియోజకవర్గ శాసనసభ్యుడు శ్రీ ఎం. లక్ష్మీనారాయణరెడ్డి, తాలూకా రైతు సంఘ అధ్యక్షుడు శ్రీ కె. ఈశ్వరరెడ్డి గార్లు తాలూకాలో కరువుపరిస్థితిని వివరిస్తూ శీఘ్రమే మిషన్ ఇవ్వాలనీ, పాత బకాయిలు నిలుపుదల చెయ్యాలనీ, కూలీలకు గుంటపనులు తక్షణమే ప్రారంభించాలనీ, తగినంత సంఖ్యలో పశువులకు పశుగ్రాసం సరఫరా చేయాలనీ విజ్ఞప్తి చేశారు.

వేదకొండ చెరువుకు పీతిరి కాలువను మళ్ళించవలయునని విశాల సహకార సంఘం డైరక్టర్ శ్రీ జి. పుండురంగయ్య మరో విజ్ఞప్తి నిచ్చారు బురుజుల పంచాయితీ అధ్యక్షుడు శ్రీ ఎల్ వెంకటప్పగారు బురుజుల నీటివరఫరా భావిని చూపించి, కరువు పరిస్థితిని తెలిపారు

శ్రీ రాజాగారు మాట్లాడుతూ, కిస్తు కమిషనర్‌కు ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామనీ, చెన్నంపల్లికి సప్లయి స్థానల్ - వేదకొండ చెరువు పనులను వెంటనే మంజూరు చెయ్యగలమనీ, పాత బకాయిల వసూళ్లు నిలుపుదల చేస్తామనీ హామీ ఇచ్చారు.

'ప్రభుత్వయంత్రాన్ని మంత్రులు ఎన్నికలకు వినియోగించరాదు'

ఎన్నికల చీఫ్ కమిషనర్ వివరణ

న్యూఢిల్లీ, జనవరి 17

ఎన్నికల కార్యకలాపాలకు ప్రభుత్వ యంత్రాంగాన్ని వివిధంగానైనాసరే మంత్రులు వినియోగించరాదనీ, ఈ విషయం వారిచే గుర్తింపజేయాలని తాను రాష్ట్రప్రభుత్వాలకు తెలియజేశానని ఎన్నికల చీఫ్ కమిషనర్ శ్రీ కె వి కె సుందరం నేడిక్కడ పత్రికాగోష్ఠిలో తెలియజేశారు.

మంత్రులు ప్రభుత్వ యంత్రాంగాన్ని వినియోగించరాదని నొక్కి చెబుతూ వీడెనిమిది రాష్ట్రీ ప్రభుత్వాలు కూడా ఆదీసలాఖలకు సర్కులర్లు జారీచేశాయని శ్రీ సుందరం చెప్పడించారు ఈ విధంగా ఆంధ్ర, మైసూరు, మహారాష్ట్రి మొదలైన ఎనిమిది ప్రభుత్వాలు జేశాయనీ, వారు జారీచేసిన సర్కులర్లు ప్రతులు తమకు కూడా అందాయనీ అన్నారు

అధికారదిత్యా మంత్రులు పర్యటన చేస్తున్నప్పుడు ఆ అవకాశాల్ని పురస్కరించుకొని ఎన్నికల సభలలో మాట్లాడరాదని వారికి చెప్పడం జరిగిందా? అని విలేకరులు అడిగిన ప్రశ్నకు శ్రీ సుందరం సమాధానం యిస్తూ "ఎన్నికల పర్యటనలకు, అధికార రీత్యా జరిపే యితర పర్యటనలకు సంబంధం లేకుండా, సాధ్యమైనంత వరకువేర్వేరుగానే జరపాలని చెప్పడం జరిగింది" అన్నారు అయితే ఇది కొన్ని సందర్భాలలో సాధ్యం కాకపోవచ్చు నన్నారు

జనరల్ ఎన్నికలు జరిగిన ఏర్పాట్లు గురించి చెబుతూ ఇప్పటి కప్పుడే 445 పార్లమెంటు నియోజక వర్గాలకు ఖామినేషన్లు దాఖలు చేయబడ్డాయని అన్నారు 11 రాష్ట్రాల శాసనసభ ఎన్నికల గురించి ప్రకటనలు చేశారనీ, జనవరి 20వ తేదీన పంజాబు, కేరళ, కేంద్రపరిపాలిత ప్రాంతాలలో ఢిల్లీ, హిమాచల ప్రదేశ్‌లో మిగిలిన 49 పార్లమెంటరీ నియోజకవర్గాల గురించి ప్రకటించుతారనీ అన్నారు. పంజాబు శాసనసభ ఎన్నికల గురించి కూడా జనవరి 20వ తేదీన ప్రకటిస్తారని అన్నారు. శ్రీ సుందరం ఇంకా ఇలా తెలియజేశారు.

పోలింగు తేదీలు

"కేరళంలో పోలింగు ఫిబ్రవరి 18 25 తేదీలలో జరుగుతుంది. కొన్ని ప్రాంతాలలో ఇంకా ఒకటి రెండు రోజులు అదనంగా సాగవచ్చు. తులాలాయ్, పంజాబ్ శాసనసభా నియోజకవర్గాలలోనూ, హిమాచల్ ప్రదేశ్ పార్లమెంటరీ నియోజకవర్గాలలోనూ ఏప్రిల్ చివరి భాగంలో జరుగుతాయి. అన్నిచోట్ల వోట్లు లెక్కపెట్టడానికి సుమారు వారం రోజులు పడుతుంది. ఆయితే ఆంధ్రలో ఒకటి రెండుచోట్ల, పంజాబు, హిమాచల్ ప్రదేశ్‌లో ఒకటి రెండుచోట్ల బ్యాలెట్ పద్ధతిని అవలంబించుతారు.

42 చోట్ల బ్యాలెట్ పేపర్లు ముద్రించబడినవి ఇవి 20 రాష్ట్రీ ప్రభుత్వ ప్రెస్‌లలోను, అచ్చు అయిన మొత్తం పోట్లు 21 కోట్లవుంది. ఒక్కొక్కరికి రెండుబ్యాలెట్ పేపర్లు

ఒకటి పార్లమెంటుకు, మరొకటి శాసనసభకు వేయడానికి అవసరం ఈ బ్యాలెట్ పేపర్లు ఒక వారం పది రోజులముందుగానే రాష్ట్రాలకు అందజేయబడతాయి ఈ బ్యాలెట్ పేపర్లు ముద్రించడానికి 700 టన్నుల కాగితం ఖర్చు అయింది

సుమారు 10 లక్షల మంది కేంద్ర, రాష్ట్రీ ప్రభుత్వోద్యోగులు ఎన్నికల కార్యక్రమం నిర్వహణకు వినియోగించబడతారు.

మొత్తం 2,40,000 పోలింగు స్టేషన్లు, ఇంచుమించు ప్రతీ పోలింగు స్టేషన్‌కు ఒకటిన ఒక్కొక్క పోలీసు, హోంగార్డు ఉంటారు అత్యవసర పరిస్థితులలో పంపడానికి పోలీసు రిజర్వు కూడా ఉంటుంది. ఐందిపోట్లు ఎక్కువగా తిరిగేచోట అవసరమైన చోట పర్వత ప్రాంతాల్లోను, అడవి మృగాలు ఎక్కువ చోట్ల అడవుల పోలీసు బలగాలను ఉంచుతారు.

పోలీసు ఉద్యోగులు తక్కువగా ఉండటం వలన పోలింగ్‌ను ఒక వారం రోజులపాటు వివిధ తేదీల ప్రకారం జరుపబలసి వస్తుంది."

ఇక ఫలితాల ప్రకటన గురించి "వోట్ల లెక్కింపు ఫిబ్రవరి 25వ తేదీన ప్రారంభమవుతుంది మొట్టమొదటి ఫలితాలు ఆదేశనుండి ప్రకటిస్తారు. మార్చి రెండు మూడు తేదీల నాటికి ఫలితాల ప్రకటన పూర్తి అవుతుంది. ఆఖరుదేహండీ, ఉద్గిల్ స్థానాలలో బ్యాలెట్ పేపర్లు మాత్రం వుంచుతారు. ఢిల్లీమున్సిపల్ ఎన్నికలుకూడా ఫిబ్రవరి 24 వ తేదీన జరుగుతాయి.

ఎన్నికల వ్యయం

ఎన్నికల ఖర్చుగురించిన చట్టంలో ఎటువంటి మార్పూ లేదు. ప్రస్తుత పరిస్థితి గురించి ప్రతీ పార్టీ సంతృప్తి చెల్లడించుతూంది

ఈ ఎన్నికలలో ఎన్నికల కార్యక్రమాన్ని ప్రభుత్వఉద్యోగులు ఎంతో ఉత్సాహంతో నిర్వహించారు తమరి కూడా అదేవిధంగా నిర్వహించుతారని ఆశించుతున్నాను.

శ్రీ అజయ్ మృతికి సికింద్రాబాద్‌లో సంతాపసభ

హైద్రాబాద్, జనవరి 17

కాంగ్రెసు లోపల, బయట మాకు పక్షం బలపడడానికి కామ్రేడ్ అజయ్ ఘోష్ తన జీవితకాలంలో చేసిన కృషిని పట్టణ కాంగ్రెసు కార్యకర్తలు, కాసనసభ్యుడు అయిన శ్రీ గురుమూర్తి నేడు శ్లాఘించారు.

అజయ్ అకాలమరణానికి సంతాపసూచకంగా సికింద్రాబాద్‌లోని బూర్గుల రమాదేవి హాలులో జరిగిన సభకు కమ్యూనిస్టు కార్యకర్తలు శ్రీ సాంబమూర్తి అధ్యక్షత వహించారు

అఖిలభారత హిందీ మజ్దూర్ సంఘం అధ్యక్షుడు శ్రీ మహాదేవ్‌సింగ్, నిజాం చక్కెర మిల్లు కార్మిక సాయకుడు శ్రీ ఎన్ బి గిరి, పట్టణ గుమాస్తా సంఘం కార్యకర్తలు శ్రీ కె వెంకయ్య, కంటోన్‌మెంటు కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ చక్రపాణి, ఎ పి టి యు సి కార్యదర్శి శ్రీ ఎక్ సత్య నారాయణరెడ్డి తమ సంతాపాన్ని వెలిబుచ్చుతూ ప్రసంగించారు

కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శివర్గ సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 17

భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శివర్గం నేడిక్కడ సమావేశమైంది శ్రీ అజయ్ మరణానంతరం కార్యదర్శివర్గం సమావేశమవడం ఇదే తొలిసారి

కార్యదర్శివర్గ సభ్యులు నలుగురూ, శ్రీయుతులు డాంగే, జడ్ ఏ అహ్మద్, భూపేశ్ గుప్త, యమ్. బసవ పున్నయ్య ఈ సమావేశంలో పాల్గొన్నారు.

వివిధరాష్ట్రాల్లో ఎన్నికల పరిస్థితిని సింహావలోకం చేశారు. ఆంధ్రిండియా రేడియోలో ఎన్నికల ప్రచారం విషయమై ఎన్నికల కమిషను కల్పిస్తున్న అవకాశాన్ని గురించి కూడా చర్చించారని తెలుస్తుంది. ఆంధ్రిండియా రేడియోలో ఈ ఎన్నికల ప్రచారం జనవరి 27 నుండి ప్రారంభమవుతుంది.

శ్రీ అజయ్ స్థానంలో వివిధ రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వర్తించేందుకు తగిన వ్యవధిని కల్పించుకోవాలనే విషయం గురించి కూడా చర్చించారని తెలుస్తూంది. డాంగే, అహ్మద్‌లు ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. పోటీచేయకుండా ఉన్నది భూపేశ్ గుప్త, గోవిందన్ నాయర్లే

పశ్చిమగోదావరి జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గం

పాలకొల్లు, జనవరి 17

పశ్చిమగోదావరిజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం 20 వ తేదీ ఉదయం భీమవరంలో జరుగుతుందని కార్యదర్శి శ్రీ సెక్కలపూడి రామారావు గారుపాలకొల్లునుండితెలియజేస్తున్నారు

చలితీవ్రతకు అస్సాంలో దుర్మరణాలు

సిల్చార్, జనవరి 17

అస్సామ్‌రాష్ట్రంలో గత రెండు వారాల్లో వివరీతమయిన చలిగా ఉంది. ఈ చలితీవ్రతకుగురుకు చనిపోయారని ఇప్పటికి వార్త లందాయి. ఆవులు, గేదెలుకూడా అనేకం చనిపోయాయి.

డొమినికన్‌కు అమెరికా సహాయం నిలుపుదల

వాషింగ్టన్, జనవరి 18

డొమినికన్ రిపబ్లిక్‌లో తిరిగి విశేష హింస, సాధారణ వర్తక సంబంధాలను పెంపొందించుకున్నప్పటికిని అమెరికా ప్రభుత్వం మరల ఆ సంబంధాలను నిలిపివేయాలని నిర్ణయించుకొన్నదని నిన్ననిక్కడ అమెరికా అధికారులు ప్రకటించారు

డొమినికన్ రిపబ్లిక్‌లో ఇటీలల కొత్తగా పౌర - సైనికాధికార వర్గం పటాపంచలుకావటం ఇష్టంలేకనే అమెరికా ఈ పని చేసివుంటుందని అనుకొంటున్నారు.

నిరస్త్రీకరణ సమావేశానికి యూథాంట్ హాజరు?

విశాఖ, జనవరి 18

